## క్లుప్తంగా

### రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి



జేవీఆర్ ఓసీని పరిశీలిస్తున్న సింగరేణి జీఎం వై.గోపాలకృష్ణమూర్తి

సత్తుపల్లిరూరల్: సింగరేణి కార్మికులు బొగ్గు తవ్వకాలు, ఉత్పత్తిని రక్షణతో కూడిన సూత్రాలను పాటించాలని సింగరేణి జీఎం వై.గోపాలకృష్ణమూర్తి అన్నారు. సత్తుపల్లి జేవీ ఆర్ ఓసీ, కిష్టారం ఓసీలను గురువారం జీఎం వై.గోపాలకృష్ణమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనుషుల ద్వారా లూబ్రికేషన్ పద్ధతులు పాటించకుండా ఆటో లూబ్రికేషన్ సిస్టంతో కార్మికులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రక్షణతో కూడి న రవాణా చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కిష్టారం పీఓ ఎంవీ.నర్సింహారావు, ఏజీఎం వై.రాఘురామిరెడ్డి, జేవీ ఆర్ ఓసీ పీఈ లక్ష్మణమూర్తి, ఎస్ఓఎం శ్రీనివాస్, ఎస్ఈ వి.కృష్ణయ్య పాల్గొన్నారు.

### 'భరత్' పూర్వ విద్యార్థికి అభినందనలు



సంపత్‌ను అభినందిస్తున్న శీలం వెంకటరెడ్డి

మధిర: భరత్ విద్యాసంస్థల్లో చదివి ప్రస్తుతం ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పూర్వ విద్యార్థి మూడ్ సంపత్‌ను గురువారం విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి అభినందించారు. భరత్ స్కూల్లో ఆరో తరగతి నుంచి చదివి శ్రీకాకుళం రిమ్స్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తిచేసి, ఇటీవల కేజీహెచ్ వైజాగ్‌లో ఎంఎస్ జనరల్ సర్జన్‌గా సీటు పొందిన ఎమ్.సంపత్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంపత్ ఉన్నత విద్యలో ఉచితంగా సీటు సాధించడంతో శీలం పుల్లారెడ్డి మెమోరియల్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరి, నవీన్, కోటేశ్వరరావు, రవీందర్ రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

### మోడల్ స్కూల్‌లో ప్రవేశాలు

కారేపల్లి: కారేపల్లిలోని మోడల్ స్కూల్‌లో వచ్చే విద్యాసంవత్సరం 6వ తరగతిలో 100 సీట్లు, 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీ అయ్యే సీట్ల భర్తీకి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.డీ.అక్తర్ తెలిపారు. వచ్చే నెల 15వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా రఖాస్తు చేసుకుంటే, ఏప్రిల్ 16న ప్రవేశపరీక్ష నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.

**మైనార్టీ స్కూల్‌లో...**

కారేపల్లి ఎస్ఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల భవన సముదాయంలో నిర్వహిస్తున్న వైరా మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ప్రవేశాల(వచ్చే విద్యాసంవత్సరం)కుగాను దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మారెడ్డి శైలజ సూచించారు. ఈనెల 30వ తేదీ వరకు 5, 6, 7వ తరగతులు, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో లేదా నేరుగా గురుకులంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు 79950 57902 నంబర్‌లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

### విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలి

ముదిగొండ: విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని ఎంఈఓ రామాచారి అన్నారు. మండలంలోని మాదాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలనా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వినయ్‌కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### అన్నదానం

కారేపల్లి: కులమతాలు ఏవైనా పరస్పరం గౌరవించుకోవడం అందరి ధర్మమని మండలంలోని పేరుపల్లికి చెందిన షేక్ షరీఫ్ పాషా తెలిపారు. ఈమేరకు గురువారం శ్రీలక్ష్మీతిరుపతమ్మ మాలధారులకు ఆయన అన్నదానం(బిక్ష) ఏర్పాటు చేశారు. శ్రీ గురువమ్మ తల్లి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో గురుస్వాములు హనుమంతు, వీరబాబు పాల్గొన్నారు.



మాలధారులతో భోజనం చేస్తున్న షరీఫ్ పాషా

# ప్రారంభమైన 'కంటి వెలుగు–2'



వైరా: వృద్ధురాలికి కళ్లజోడు అందజేస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్



ఎర్రుపాలెం: రామన్నపాలెంలో 'కంటి వెలుగు'ను ప్రారంభిస్తున్న ఎంపీపీ శిరీష, అధికారులు



కల్లూరులో.. ప్రారంభిస్తున్న ఎంపీపీ రఘు



వేంసూరులో..



పెనుబల్లి: బయ్యన్నగూడెంలో..



వైరారూరల్: తాటిపూడిలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ స్నేహలత



సత్తుపల్లి: అంబేడ్కర్‌నగర్‌లో.. పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెంకటవీరయ్య, ట్రెయినీ కలెక్టర్ రాధికగుప్తా



కొణిజర్ల: తనికెళ్లలో కంటి పరీక్షలను పరిశీలిస్తున్న ప్రజా ప్రతినిధులు



చింతకాని: శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ పూర్ణయ్య



బోనకల్‌లో..



కల్లూరురూరల్: చెన్నూరులో..

వైరా: రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ స్థానిక రైతు వేదిక భవనంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకానిజైపాల్, వైస్ చైర్మన్ సీతారాములు, ఎంపీపీ పావని, జెడ్పీటీసీ సభ్యురాలు కనకదుర్గ, ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్ లాల్‌మియా, నాయకులు డాక్టర్ మురళీకృష్ణ, కృష్ణార్జునరావు, డాక్టర్ కోటయ్య, వెంకటేశ్వర్లు, రాజశేఖర్ పాల్గొన్నారు.

వైరారూరల్: మండలంలోని తాటిపూడి హెల్త్ కేర్ సెంటర్‌లో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలత ప్రారంభించారు. అనంతరం ఆమె కంటి పరీక్షలు చేయించుకున్నారు. సర్పంచ్ పెద్దభద్రయ్య, ఉపసర్పంచ్ సత్యనందం, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రమాదేవి పాల్గొన్నారు.

సత్తుపల్లి: పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌లో గురువారం కంటివెలుగు కేంద్రాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ట్రెయినీ కలెక్టర్ రాధికగుప్తాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ గొప్పతనాన్ని పంజాబ్, ఢిల్లీ, కేరళ సీఎంలు మెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ కె.సుజాత, కౌన్సిలర్లు వీరపనేని రాధికబాబి, డిప్యూటీ డీఎంహెచ్ఓ టి.సీతారాం, వైద్యులు పాల్గొన్నారు.

కొణిజర్ల: కొణిజర్ల పీహెచ్‌సీ పరిధిలో కొణిజర్ల రైతు వేదికలో, పెద్దగోపతి పీహెచ్‌సీ పరిధిలో తనికెళ్ల రైతు వేదికలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాలను ఎంపీపీ గోసు మధు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కొణిజర్ల, తనికెళ్ల సర్పంచ్‌లు సూరంపల్లి రామారావు, మోహన్‌రావు, జెడ్పీటీసీ సభ్యురాలు కవిత, మండల ప్రత్యేకాధికారి పరంధామరెడ్డి, ఎంపీడీఓ రమాదేవి, ఎంపీఓ ప్రభాకర్‌రెడ్డి, వైద్యాధికారులు కె.రమేష్, డాక్టర్ ఆర్.సురేష్, ఎంపీటీసీ సభ్యులు కె.స్వర్ణలత, జి.కోటేశ్వరరావు, ఆత్మ చైర్మన్ శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ రమేష్, డైరెక్టర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలోని పినపాకలో కంటి వెలుగు'ను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పినపాక సర్పంచ్ స్వరాజ్యం అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ ప్రమీల, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, వైద్యాధికారి రత్న మనోహర్, డాక్టర్ రితూజ, నాయకులు వీరమోహన్‌రెడ్డి, డి.వెంకట్‌లాల్, రామిరెడ్డి, జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని రామన్నపాలెం, కంద్రిక, తదితర గ్రామాల్లో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీటీసీ శీలం కవిత ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ తిరుమలాచారి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, సొసైటీ చైర్మన్ మదన్‌రెడ్డి, పాల్గొన్నారు.

కల్లూరు: కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీలో గురువారం ఎంపీపీ రఘు ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అజయ్‌కుమార్, రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ రఘు, ఎంపీటీసీ కిరణ్‌కుమార్, తహసీల్దార్ బాబ్జీప్రసాద్, ఎంపీడీఓ రవికుమార్, వైద్యాధికారి నవ్యకాంత్, ఎంపీఓ వీరాస్వామి, ఈఓ సీహెచ్ కృష్ణారావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ: ముదిగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పీటీసీ సభ్యురాలు దుర్గ, ముదిగొండ సర్పంచ్ లక్ష్మిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, వైద్యాధికారిణి అరుణాదేవి, ఎంపీఓ సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ దామోదర్, సీహెచ్ఓ దుర్గామల్లేశ్వరీ, సిబ్బంది పాల్గొన్నారు.

చింతకాని: మండలంలోని గాంధీనగర్ పంచాయతీ రైతువేదిక భవనంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఎంపీపీ కొవ్వూరి పూర్ణయ్య ప్రారంభించారు.

బోనకల్: మండలంలోని గార్లపాడు రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం జెడ్పీటీసీ మోదుగు సుధీర్‌బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సౌభాగ్యం, ఎంపీడీఓ వేణుమాధవ్, సర్పంచ్ నరసమ్మ, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వేంసూరు: వేంసూరులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు సుమలత ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఫైజుద్దీన్, ఎంపీటీసీ నాయుడు వెంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

పెనుబల్లి: మండలంలోని బయ్యన్నగూడెం, రామచంద్రరావు బంజర్ గ్రామాల్లో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, ఎంపీపీ లక్కినేని అలేఖ్యలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కావూరి మహాలక్ష్మి, తహసీల్దార్ ఎం.రమాదేవి, మండల స్పెషలాఫీసర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరురూరల్: మండలంలోని చెన్నూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీకాంతమ్మ కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రామారావు ఎంపీపీ రఘు, జెడ్పీటీసీ అజయ్‌బాబు, ఎంపీడీఓ వీరస్వామి, తహసీల్దార్ బాబ్జీప్రసాద్, డాక్టర్లు లావణ్య, సాకెత్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరెడ్డి, ఏఎన్ఎం సునిత ఆశలు తదితరులు పాల్గొన్నారు.

### సాక్షి స్పెల్ బీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



లక్ష్మీతరుణి

మధిర: 'సాక్షి'దినపత్రిక ఆధ్వర్యాన ఖమ్మంలో నిర్వహించిన జిల్లా స్థాయి పరీక్షలో మధిరలోని ఠాగూర్ హైస్కూల్ ఎనిమిదో తరగతి విద్యార్థి లక్ష్మీతరుణి సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా ఆమెను కరస్పాండెంట్ యన్నం మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్ జ్యోతిర్మయి, ఉపాధ్యాయులు అభినందించారు.

### రాష్ట్రస్థాయిలో విద్యార్థి ప్రతిభ



టాలెంట్ టెస్ట్‌కు హాజరైన విద్యార్థులు

మధిర: హైదరాబాద్‌లో గురువారం పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ విభాగంలో దెందుకూరు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి తీర్థాల మోక్షిత్ ప్రతిభ కనబరిచాడు. ఈ టాలెంట్ టెస్ట్‌కు మడుపల్లి, మర్లపాడు, దెందుకూరు పాఠశాలల విద్యార్థులు హాజరుకాగా, ఇంగ్లిష్ మీడియం విభాగంలో మోక్షిత్ ప్రథమ బహుమతి సాధించాడు. ఆయనను హెచ్ఎం కె.నారాయణదాసు, ఉపాధ్యాయులు రాంసింగ్ తదితరులు అభినందించారు.

### వృద్ధులకు చీరలు పంపిణీ

వైరారూరల్: మండలంలోని నారపునేనిపల్లి గ్రామంలో దేవుని సంఘ ప్రార్థన మందిరంలో వివిధ గ్రామాల్లో దేవుని సేవ చేస్తూ మరణించిన పాస్టర్ల భార్యలకు ఆ సంఘం బాధ్యులు వి.జాకబ్ సుధాకర్‌రావు, దీనా సుధాకర్‌లు చీరలు పంపిణీ చేసి వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో శాంసన్, ఆదూరి ఆనందం, మోషే, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలికి చీర అందజేస్తున్న దృశ్యం

## ప్రభుత్వ భూమిని సర్వే చేయాలి



తహసీల్దార్ శ్రీనివాసరావుతో చర్చిస్తున్న సామేలు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి రెవెన్యూ పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో గల 361 సర్వే నంబరులోని 1915 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేసి రెవెన్యూ సాధికారులు సాధించేసుకోని దానిని.. ఆ భూమిని రుద్రాక్షపల్లి, బుగ్గపాడు, నాగుపల్లి, అభిపుర, పాతూరు, రేగళ్లపాడు గ్రామాలకు చెందిన 500 మంది ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆర్పీ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దిశెట్టి సామేలు కోరారు. ఈ సందర్భంగా ఆయన గురువారం సత్తుపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. ఈ నెల 26 లోపు సర్వే చేయాలని తహసీల్దార్‌కు తెలిపారు. దీనికి స్పందించిన తహసీల్దార్ శ్రీనివాసరావు ఆర్డీఓతో మాట్లాడి ఆ భూములు సర్వే చేయించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ రవి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

### ఆర్టీసీ కళా ప్రదర్శన



వైరా బస్టాండ్‌లో కళా ప్రదర్శన నిర్వహిస్తున్న ఆర్టీసీ కళాకారులు

వైరా: ప్రజలకు ఆర్టీసీ విస్తృత సేవలపై అవగాహన కల్పించే విధంగా టీఎస్ ఆర్టీసీ చేపట్టిన ప్రజా రవాణా చైతన్య రథం గురువారం వైరా పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా మధిర డిపో మేనేజర్ ఎస్.దేవదానం ఆదేశాల మేరకు ఆర్టీసీ కళాకారులు స్థానిక బస్టాండ్‌లో కళా ప్రదర్శనలు నిర్వహించారు. ప్రైవేట్ వాహనాల కన్నా ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని గుర్తు చేశారు. సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ ఏవీఎల్ రెడ్డి, కళాకారులు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం



సిద్ధికనగర్‌లో పాషా తల్లి గోరిబీకి సాయం అందజేస్తున్న రామ్మూర్తి నాయక్

కొణిజర్ల: మండలంలోని సిద్ధిక్‌నగర్‌లో టీపీసీసీ సభ్యుడు ధరావత్ రామ్మూర్తి గురువారం పర్యటించి పలు కుటుంబాల వారిని పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఇటీవల మృతి చెందిన షేక్ పాషా కుటుంబాన్ని, అనారోగ్యంతో బాధపడుతున్న కొణతం రవి, షేక్ దర్గాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చాదరాసిపల్లి కృష్ణారావు, ఏదునూరి శ్రీను, గొల్లమందల బుజ్జి, షేక్ జానీ, షేక్ అఫ్జల్, మందడపు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, వంశీ, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

**కిడ్నీ బాధితుడికి..**

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన కూరపాటి నవకాంత్ గత కొంత కాలంగా కిడ్నీ సమస్యతో ప్రాణాపాయ పరిస్థితిలో హైద్రాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడు కూరపాటి నవకాంత్ పరిస్థితిని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగ, మాజీ రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కుమారుడు హర్షవర్ధన్ నిర్వహిస్తున్న ముప్పవరపు ఫౌండేషన్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఫౌండేషన్ నుంచి బాధితుడికి రూ.2లక్షలు సాయం అందజేశారు.

### యోగి వేమన జయంతి వేడుకలు

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం గ్రామంలోని బాలాజీ భవనంలో గురువారం స్వర్గీయ యోగి వేమన జయంతి వేడుకలను నిర్వహించారు. వేమన చిత్రపటానికి డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి నివాళి అర్పించారు. సమాజానికి వేమన అందించిన సేవలను ప్రశంసించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వేమన పద్యాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ భవన్ కన్వీనర్ కర్నాటి శ్రీనివాసరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు వెంకటనాగిరెడ్డి, సుబ్బారెడ్డి, సత్యనారాయణరెడ్డి, భారత్‌రెడ్డి, తదితరులున్నారు.

### గుండెపోటుతో వ్యక్తి మృతి

వైరారూరల్: మండలంలోని వల్లాపురం గ్రామంలో సీఐటీయూ మండల కమిటీ సభ్యుడు గొర్రెముచ్చు ఆనందరావు (55) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రంలు ఆనందరావు భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ గొర్రెముచ్చు శారమ్మ, తోట నాగేశ్వరావు, బాజోజు రమణ, యాకోబు, నవీన్ జైపాల్ తదితరులున్నారు.

### క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు అందజేత



స్పోర్ట్స్ కిట్లను అందుకున్న క్రీడాకారులు

కల్లూరు: తోపుడుబండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇద్దరు నిరుపేద క్రీడాకారులకు గురువారం స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. కల్లూరు మండలానికి చెందిన డి.అనీల్‌కుమార్, నక్షత్రలకు పరుగు పందెంలో ప్రాక్టీస్ కోసం స్పైక్స్ అదే విధంగా యోగామేట్, కూల్‌డౌన్ మ్యాట్, స్పోర్ట్స్ డ్రెస్‌కిట్ బ్యాక్‌లను రూ.4 వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా తోపుడుబండి ఫౌండేషన్ నిర్వాహకులు ఎస్కే.సాధిక్ అలీ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో సామర్థ్యం పెంపొందించుకుని మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కల్లూరు మండల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలకు ఆట వస్తువులు వితరణ

కారేపల్లి: మండలంలోని బాజుమల్లాయిగూడెం ప్రభుత్వ పాఠశాలకు మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు కుమారులు నడిపిస్తున్న ప్రకాశం ఇన్సిట్యూషన్ ఆఫ్ డెవలప్‌మెంట్ స్టడీ ట్రస్ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆట వస్తువులను వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ చేతుల మీదుగా గురువారం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ శకుంతల, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఉమాశంకర్, నాయకులు వీరన్న, ఐలయ్య, సర్పంచ్‌లు కిషోర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు పెన్షనర్ల దినోత్సవం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని జవహర్‌నగర్‌లో గల రిటైర్డ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల కమ్యూనిటీ భవనంలో శుక్రవారం పెన్షనర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏఎస్ ప్రకాశరావు, బద్రుద్దీన్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో పాటు జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. గత సంవత్సరం ఉద్యోగ విరమణ చేసిన వారిని సత్కరించుకోవటం జరుగుతుందని తెలిపారు.

## కొణిజర్ల చేరుకున్న దళిత శక్తి పాదయాత్ర



కొణిజర్ల: పాదయాత్ర నిర్వహిస్తున్న దళిత శక్తి ప్రోగ్రాం కార్యకర్తలు

కొణిజర్ల: రాజ్యాధికారమే లక్ష్యంగ దళిత శక్తి ప్రోగ్రాం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర గురువారం కొణిజర్ల మండలంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా కొణిజర్ల, లింగగూడెం, బొట్లకుంట, పెద్దగోపతి గ్రామాల గుండా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కొణిజర్లలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అణగారిన అట్టడుగు వర్గాల వారికి రాజ్యాధికారం అందించడమే లక్ష్యంగా స్వరాజ్య పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని పాలించే హక్కు కేవలం బీసీ, ఎస్సీ, ఎస్టీలకే ఉందన్నారు. వేలాది గ్రామాల్లో పాదయాత్ర చేసి యువతను రాజకీయంగా చైతన్యం చేసి రాజ్యాధికారం కోసం పోరాడాలని అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాదయాత్ర ఇన్‌చార్జ్ లక్ష్మణ్, డీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, జిల్లా ఇన్‌చార్జ్‌లు శంకర్, వంశీ, సంజీవ్, గిరి, స్వామి, కిషోర్, మనోజ్ , తోటపల్లి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

### నేడు శివాలయంలో బహిరంగ వేలం

కల్లూరు: కల్లూరులో శ్రీకాశ్మీర మహాదేవ క్షేత్రం (కల్లూరు అప్పయ్య శివాలయం)లో ఫిబ్రవరి 17 నుంచి 19 వరకు జరగనున్న 'మహాశివరాత్రి'జాతరకు సంబంధించి శుక్రవారం శివాలయం ఆవరణలో ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ శివలీల కృష్ణ, ఆలయ మేనేజర్ ఎస్‌వీడీ ప్రసాద్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మూడు రోజుల పాటు దేవాలయంలో లడ్డూ ప్రసాదం, మిఠాయి షాపుల, కొబ్బరికాయల పాటలకు ధరావత్తు రూ.10 వేలు, కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకునేందుకు రూ.3 వేలు ధరావత్తు చెల్లించాల్సి ఉంటుదని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు సెల్ నంబర్ 8179536850, 9505474358 లను సంప్రదించాలని కోరారు.

**ఈ నెల 28న..**

వైరా రూరల్: మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో వచ్చే నెల 18 నుంచి 22 వరకు మహాశివ రాత్రి జాతర జరగనున్న నేపథ్యంలో.. జాతర మహోత్సవాలను పురస్కరించుకోని జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసే కొబ్బరి చిప్పలు, లడ్డుప్రసాదం, టెంట్ సామన్లు, దుకాణాలు, ఆలయ రంగులు తదితర అంశాలపై ఈ నెల 28న సాయంత్రం 5 గంటల వరకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహణ అధికారి సూర్యదేవర శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాట పూర్తి వివరాలు కొరకు 6301043423 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

### సీఎంకు కృతజ్ఞతలు

కల్లూరు: జిల్లాలోని మేజర్ గ్రామపంచయతీలకు రూ.10 కోట్ల చొప్పున నిధులు కేటాయించిన సీఎం కేసీఆర్‌తో పాటు ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ లక్కినేని నీరజ కృతజ్ఞతలు తెలిపారు. కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో ఈఓ సీహెచ్.కృష్ణారావుతో పాటు డాక్టర్ రఘు, మేకల కృష్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### పరామర్శ

వేంసూరు: మండలంలోని పల్లెవాడ మాజీ సర్పంచ్ రాంబాబు తండ్రి, చౌడవరం సర్పంచ్ సద్గుణవతి మామ గాయం గంగయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, డాక్టర్ మట్టా దయనంద్ విజయ్ కుమార్ వేరువేరుగా మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పశు వైద్యశాలను సందర్శించిన జెడ్పీటీసీ

మధిర: మాటూరుపేట ప్రభుత్వ పశువైద్యశాలను గురువారం ఖమ్మం పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు డాక్టర్ బీవీ మనోహర్‌రావు సందర్శించారు. గత కొద్ది సంవత్సరాలుగా కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ఈ ఆస్పత్రి ప్రహరీని కూల్చివేసి ఇంటి రహదారిగా వినియోగించుకుంటున్న విషయంపై ఆయన విచారణకు వచ్చారు. గ్రామస్తులు ఈ సమస్యలపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదు. ఇటీవల సీఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క జోక్యం చేసుకొని అధికారులకు సమస్యను తెలిపి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఈ ఆస్పత్రిని జాయింట్ డైరెక్టర్ పరిశీలించారు. ఆస్పత్రి వెనుక భాగంలో నివసించే ఒక కుటుంబం పశువుల ఆస్పత్రి ప్రహరీని కూల్చివేసి తమ ఇంటికి దారిగా వినియోగించుకుంటున్నట్లు ఆయన నిర్ధారించారు. తదుపరి విచారణ అనంతరం తగిన చర్యల కోసం సంబంధిత శాఖల అధికారులకు సిఫార్సు చేస్తామని ఆయన తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య పరిష్కారానికి కృషి చేసిన భట్టికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.